క్లుప్తంగా

సంతవురిటిలో నేత్ర వైద్య శిబిరం



నేత్ర పరీక్షలు చేస్తున్న సిబ్బంది

జి.సిగడాం: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సంతవురిటి గ్రామంలోని పాఠశాల ఆవరణలో సోమవారం ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 90 మందికి వైద్యులు తనిఖీ నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక సర్పంచ్ బుడారి లక్ష్మణరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు పి.గౌరీ, ఏఎన్ఎం కుప్పలి లక్ష్మీనారాయణమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ కె.సంతోషి, పంచాయతీ కార్యదర్శి హిమబిందు, ఆశ కార్యకర్త కె.ఈశ్వరమ్మ, పి.విజయలక్ష్మి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో చేరిన తహసీల్దార్



వెంకట్రావు

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం మండల తహసీల్దార్ ఎస్.వెంకట్రావు తల్లి, భార్య ఒకేరోజు మృతి చెందడంతో 20 రోజులుగా సెలవులో ఉన్నారు. సోమవారం నుంచి ఆయన యథావిధిగా విధుల్లోకి చేరారు.

నేడు మండల సమావేశం

ఎచ్చెర్ల క్యాంపస్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఉదయం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కుమార్ పట్నాయక్ సోమవారం తెలిపారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి అధ్యక్షతన జరిగే సమావేశానికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

వాకర్స్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటు



నూతన కార్యవర్గం

శ్రీకాకుళం: శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో డాక్టరు సోమశేఖర్ ఆధ్వర్యంలో వాకర్స్ క్లబ్ ఎన్నికలు సోమవారం జరిగాయి. అధ్యక్షుడుగా బెవర శ్రీరాములు, గౌవర అధ్యక్షులుగా ఎల్.సోమేశ్వరరావు, కార్యదర్శిగా ఎస్.ఎన్.సుధాకర్, కోశాధికారిగా నటరాజు, ఉపాధ్యక్షుడుగా డీఎల్ నారాయణ, సంయుక్త కార్యదర్శిగా వి.సింహాచలం, కోఆర్డినేటర్‌గా కేవీ రమణమూర్తి, డైరెక్టర్లుగా డాక్టరు సురేష్ పండా, గుడ్ల సత్యన్నారాయణ, రాకోటి రామారావు, బి.రామారావు, ఎస్.కృష్ణమూర్తి, సలహా సంఘ సభ్యులుగా అన్నాజీరావు, రామారావు, నాగేశ్వరరావు, భాస్కరరావు, శశిభూషణరావు, సోమశేఖర్, జాలీ వాకర్‌గా హరి, ఆనంద రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఘనంగా చందనోత్సవం



సమాధి వద్ద నివాళులర్పిస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ప్రకాష్‌నగర్ కాలనీలోని హజరత్ బంగేషా రహమత్ అలైహి వసల్లమ్ వారి చందనోత్సవం (ఉర్సు) సోమవారం ఘనంగా జరిగింది. ముందుగా చందనాన్ని ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చారు. అనంతరం అసర్ నమాజ్, ఫతేహ, చాదర్ సమర్పించారు. ఒడిశా నుంచి వచ్చిన హాఫీజ్ మొహరాజ్ అలాం, జామియా మసీద్ ముఫ్తీ జీయావుల్ రహమాన్, ఖాజీ నవాబ్ దివ్య ప్రసంగం జరిగింది. సమాధి వద్ద వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు నివాళులర్పించారు.

ఎమ్మెల్యే పరామర్శ



శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

లావేరు: మండల వైఎస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు తల్లి వరహాలమ్మ అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. విషయం తెలియడంతో నాయకులు శ్రీనివాసరావు కుటుంబసభ్యులను సోమవారం పరామర్శించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, లావేరు, జి.సిగడాం మండలాల మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు రొక్కం బాలక్రిష్ణ, మీసాల వెంకటరమణ, లావేరు, రణస్థలం మండలాల జెడ్పీటీసీ సభ్యులు మీసాల సీతన్నాయుడు, టొంపల సీతారాం పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఘనంగా వేంకటేశ్వరుని కల్యాణం

శ్రీకాకుళం రూరల్: సింగుపురంలోని సంతోషిమాత ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని స్వామి మహోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. అర్చకులు పెంట రామకృష్ణశర్మ, పెంట సంతోషశర్మల పర్యవేక్షణలో వేడుకలు సంప్రదాయంగా నిర్వహించారు.

హక్కుల సాధనకు ఉద్యమించాలి

- మేడే వేడుకల్లో కార్మిక సంఘ నాయకులు



ఎచ్చెర్ల: కార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న కార్మికులు

రణస్థలం:

మేడే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం కార్మికులు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పైడిభీమవరం ప్రారిశ్రామిక ప్రాంతం, రణస్థలంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండాను ఆవిష్కరించారు. అరబిందో ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, శ్యాంపిస్టన్స్ ప్లాంట్-2, యునైటెడ్ బ్రేవరీస్, ఫ్రింజ్ లేబొరేటరీస్ పరిశ్రమలు, సీఐటీయూ కార్యాలయం వద్ద కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మిక హక్కుల రక్షణ, కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోసం పోరాడాలన్నారు. పారిశ్రామికీకరణ తొలిరోజుల్లో కార్మికులు రోజుకు 16 గంటలు పనిచేసేవారని, ఎనిమిది గంటల పనికోసం పెద్ద ఎత్తున జరిగిన పోరాటాల ఫలితంగా అది సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో వివిధ పరిశ్రమ యూనియన్ నాయకులు కె.గురునాయుడు, ఎల్.రాంబాబు, ఐ.వి.రమణ, బొత్స ఆదినారాయణ, కె.రాజారావు, ఎం.అప్పలనర్సయ్య, ఐ.నారాయణరావు, గంగరాజు, ఎస్.లక్ష్మణరావు, పి.త్రినాథ్, వెలమల రమణ, గొర్లె క్రిష్ణ పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలి

ఎచ్చెర్ల: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్వీ రమణ అన్నారు. అరిణాం అక్కివలసలోని శ్యాంపిస్టన్స్ పరిశ్రమ వద్ద జరిగిన కార్యక్రమంలో కార్మిక జెండాను ఆవిష్కరించారు. అనంతరం జోరుగా కురుస్తున్న వర్షంలోనే కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, నాయకులు పి.దుర్గాప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, పి.శ్రీనుబాబు, ఎం.గౌరీశంకర్, జె.సురేష్, ఎల్.నాగరాజు, ఎం.సూర్యనారాయణ, కె.సంతోష్‌కుమార్, డి.కుమార్, ఎం.అశోక్ ఉన్నారు.

అరసవల్లి: కరోనా సమయంలో వందలాది మందికి తన వైద్యంతో ప్రాణాలు కాపాడిన అరసవల్లికి చెందిన ప్రైవేటు ప్రాక్టీషనర్ (పీఎంపీ) డాక్టర్ ఇంజరాపు మోహనరావు సేవలు అద్భుతమని కార్మిక నేతలు కొనియాడారు. నగరంలోని 80 అడుగుల రోడ్డు కూడలి వద్ద సీఐటీయూ అనుబంధ సంస్థ దుర్గాభవాని యూనియన్ ఆధ్వర్యంలో మేడేను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు, కార్మికులకు సేవలందించిన ప్రముఖులను సత్కరించారు. ఇందులో భాగంగా డాక్టర్ మోహన్‌ను కూడా సత్కరించి గౌరవించారు. కార్మిక నేతలు కె.సంతోష్, వై.అప్పారావు, నాగరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: కార్మిక దినోత్సవం మేడేను చిలకపాలెం, అరిణాంఅక్కివలస, ఎచ్చెర్ల ప్రాంతాల్లో జరుపుకున్నారు. సీఐటీయూ పతాక ఆవిష్కరణలు నిర్వహించి, కార్మికులు ర్యాలీలు నిర్వహించారు. జిల్లా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు చాపర రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.వి.రమణ పాల్గొన్నారు.

గార: కార్మికుల హక్కులను కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు అల్లు మహాలక్ష్మి అన్నారు. మండల కేంద్రం గార మేడే పతాకావిష్కరణ చేశారు. కార్మిక, కర్షక మైత్రీతో ఐక్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆటో, మధ్యాహ్న భోజన పథకం, బిల్డింగ్ యూనియన్ల సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పట్టణంలోని చౌదరి సత్యనారాయణ కాలనీలో శ్రామికవర్గ త్యాగాలతో రూపొందించిన ఎర్రజెండాను ఏపీ రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐక్యతా పోరాట వారసత్వాన్ని దెబ్బతీయటానికి పాలకవర్గాలు చూస్తున్నాయని, కులమతాలకు అతీతంగా శ్రామికులంతా ఏకం కావాలన్నారు. జన సాహితీ జిల్లా కార్యదర్శి పి. మోహన్‌రావు, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పెయ్యల పోలారావు, లక్ష్మీనారాయణ, కాలనీ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, దాసరి చిట్టి, ఏపీటీఎఫ్ సభ్యులు చావలి శ్రీనివాస్, ఎస్.శంకరరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం: మేడే సందర్భంగా భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్ర సాహూ, నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ పి.నాగేశ్వరరావు ఆలోచన మేరకు ఏపీ స్టేట్ ఇన్‌చార్జి అల్లు ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో రిమ్స్ ఆస్పత్రిలోని 545 మంది రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ టి.పేతురు, జనరల్ సెక్రటరీ ఆర్.చండేశ్వరరావు, మీడియాసెల్ ఇంచార్జి ఫిలోమెన్, జిల్లా ఉమెన్ సెల్ ప్రెసిడెంట్ అల్లు సుధ తదితరులు పాల్గొన్నారు.



అరసవల్లి: మోహన్‌ను సత్కరిస్తున్న దృశ్యం



గార: మేడే వేడుకల్లో కార్మికులు



శ్రీకాకుళం: పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): చౌదరి సత్యనారాయణ కాలనీలో ర్యాలీ చేస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: అరిణాంఅక్కివలసలో కార్మిక పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం



రణస్థలం: డాక్టర్ రెడ్డీస్ పరిశ్రమ ఎదుట జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

సచివాలయాలతోనే గ్రామ స్వరాజ్యం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రజలకు సంక్షేమ పథకాలు సత్వరమే అందించాలనే దృఢ సంకల్పంతో గ్రామ సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నెలకొల్పారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రూ.40 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన జె.ఆర్.పురం-2 గ్రామ సచివాలయ భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య పాలనకు గ్రామాల్లోని పక్కా ప్రభుత్వ భవనాలు, సచివాలయ ఉద్యోగుల నియామకం, వాళ్ల పనితీరే నిదర్శనమని చెప్పారు. సచివాలయాల్లో రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న క్షణాల్లోనే మంజూరు చేస్తున్నారని, ఆరోగ్యశ్రీ కార్డు, పింఛన్, కుల ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాల నమోదు ఇలా ఏది కావాలన్నా వలంటీర్లే ఇంటికి వచ్చి వివరాలు నమోదు చేసుకొని గ్రామ సచివాలయాల ద్వారా రోజుల వ్యవధిలోనే అందజేస్తున్నారన్నారు. అలాగే రైతులకు సత్వరమే విత్తనాలు అందజేయడం, ధాన్యం కొనుగోలు, పంట నమోదు, పంట నష్ట నివారణ, పనిముట్లు అందజేయడం వంటి సకల అంశాలను ఆర్‌బీకేల ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. విలేజ్ క్లినిక్‌ల ద్వారా గ్రామీణులకు సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు ఇవి దోహద పడుతున్నాయన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు కొత్తగా నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.హెచ్.దుర్గారావు, తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్, ఎంపీడీవో వి.ధనుంజరావు, పంచాయతీరాజ్ జేఈ కూర్మనాథం, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రామారావు, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, సర్పంచ్ బవిరి రమణ, నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, పైడి శ్రీనివాసరావు, పిల్ల ఆనందరావు పాత్రుడు, మైలపల్లి కామరాజు, పచ్చిగుళ్ల సాయిరాం, దన్నాన సీతారాం, టేకి బ్రహ్మాజీ, రాయపురెడ్డి శ్రీను, పిన్నింటి సత్యంనాయుడు, జేని లక్ష్మణ, కోల అప్పడుదొర, ముద్దాడ రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయంతో విద్యార్థులకు మేలు

- ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జి డి.వి.జి.శంకరరావు



డి.వి.జి.శంకరరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రభుత్వానికి సమస్య పట్ల అవగాహన, పరిష్కారంపై చిత్తశుద్ధి, స్పందించే గుణంలో సున్నితత్వం ఉంటేనే సుపరిపాలన సాధ్యమవుతోందని ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జి, వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ డి.వి.జి.శంకరరావు అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. పదో తరగతి దాటిన విద్యార్థులకు దరఖాస్తుతో సంబంధం లేకుండానే కుల ధ్రువీకరణ పత్రాలు జారీచేయడం మంచి ప్రయత్నమన్నారు. కులధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ గతంలో తిరగాల్సి వచ్చేదని.. ఇప్పుడా పరిస్థితి లేకుండా చేశారన్నారు. ఉన్నత చదువుల కోసం వెళ్లే ఆదివాసీలు, దళిత కులాల వారు కులధ్రువీకరణ పత్రం కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. 40 లక్షల కుటుంబాలకు, పది లక్షల మంది పదో తరగతి విద్యార్థులకు అడగకుండానే వారివారి కులధ్రువీకరణ పత్రాలు అందించడంపై వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం మెండు



పంటలో సేంద్రియ ఎరువును పిచికారీ చేస్తున్న రైతులు

ఎచ్చెర్ల: ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెరుగుతోందని కేశవరావుపేట ప్రకృతి వ్యవసాయం సమన్వయకర్త వై.చంద్రకళ అన్నారు. కేశవరావుపేట యూనిట్‌లోని ఎస్.ఎం.పురం, కేశవరావుపేట, లక్ష్మిడుపేట, ఫరీదుపేట గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకేచోట పలు పంటలు వేయడం వలన దురదృష్టవశాత్తు ఒక పంటపోయినా మరో పంట చేతికి వస్తోందన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగుచేస్తే చీడపీడ సోకకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రాంబాబు, గున్నం నాయుడు, పద్మావతి, రాజేశ్వరి, వేంకటేశ్వరి పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆర్థిక సాయం



చెక్కును అందజేస్తున్న అరబిందో ప్రతినిధులు

రణస్థలం: పైడిభీమవరం పంచాయతీ పరిధి వరిసాం గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అరబిందో ఫార్మా ఫౌండేషన్ రూ. 12 లక్షలు ఆర్థిక సహాయం చేసింది. ఈ విషయాన్ని పరిశ్రమ హెచ్‌ఆర్ మేనేజర్ కె.కమలాకర్‌రెడ్డి సోమవారం తెలిపారు. వరిసాం గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ నిత్యానందరెడ్డి ఆదేశాల ప్రకారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ చేతుల మీదుగా వరిసాం గ్రామ పెద్దలకు రూ. 12 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పైడిభీమవరం మాజీ సర్పంచ్ లంకలపల్లి ప్రసాద్, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్ల ఆనందరావుపాత్రుడు, పైడిభీమవరం ఎంపీటీసీ సభ్యుడు మునకాల దుర్గారావు ఉన్నారు.

రక్తదాన శిబిరం

గార: రక్తదానం ప్రాణదానంతో సమానమని శ్రీశ్రీ ఫౌండేషన్ చైర్మన్ బిందు శ్రీకాంత్ అన్నారు. వాడాడ పంచాయితీలో రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. స్వర్గీయ మర్రి నరేష్ 32వ జన్మదినం సందర్భంగా శిబిరాలు ఏర్పాటు చేశారు. 20 మంది యువకులు రక్తదానం చేశారు. మెడీకవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో రోగులకు తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

జోరుగా పింఛన్ల పంపిణీ



లావేరు: గురువమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీరు శ్రీనివాసరావు

లావేరు: పింఛన్ల పంపిణీ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. తొలిరోజున వలంటీర్లు ఉత్సాహంగా పింఛన్లను పంపిణీ చేశారు. లావేరు మండలంలోని 23 సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం నుంచే వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. అదపాక గ్రామానికి బొత్స గురువమ్మ అనారోగ్యంతో రణస్థలం మండలంలో కొచ్చెర్ల గ్రామంలోని కుమార్తె ఇంటి వద్ద ఉంటుంది. దీంతో వలంటీరు పిన్నింటి శ్రీనివాసరావు కొచ్చెర్ల వెళ్లి గురువమ్మకు వితంతు పింఛన్‌ను అందజేశారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలోని 28 గ్రామ సచివాలయాల పరిధిలో పింఛన్ల పంపిణీని వలంటీర్లు ప్రారంభించారు. ఈ నెల ఐదో తేదీ వరకు పింఛన్లు పంపిణీ చేయనున్నారు. మొదటి రోజు 90 శాతం దాటి పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీవో కుమార్ పట్నాయక్ తెలిపారు. అలాగే జిల్లాలో సజావుగా పింఛన్లు పంపిణీ జరుగుతున్నట్లు డీఆర్‌డీఏ పరిపాలన అధికారి బీ వీవీఎస్ దొర అన్నారు. ఎచ్చెర్లలో పింఛన్ల పంపిణీని పరిశీలించారు. జిల్లాలో 3,14,373 పింఛన్లు ఉండగా, 2,46,776 పింఛన్లు సోమవారం సాయంత్రం నాటికి పంపిణీ పూర్తయినట్లు చెప్పారు.

గార: రామచంద్రాపురం పంచాయతీకి చెందిన వలంటీరు పెసల జ్యోతి తన పరిధిలోని మెరకాన అప్పమ్మ చికిత్స నిమిత్తం బొంతలకోడూరులో ఉండడంతో అక్కడికి వెళ్లి పింఛన్‌ను అందజేశారు.



ఎచ్చెర్లలో పింఛన్ అందజేస్తున్న దొర



ఎచ్చెర్ల క్యాంపస్: సంతసీతారాంపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



గార: పింఛన్ అందజేస్తున్న వలంటీరు జ్యోతి

ఇది ప్రజాసంక్షేమ ప్రభుత్వం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



మహిళలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. డి.మత్స్యలేశం గ్రామ సచివాలయం పరిధిలోని కొత్తదిబ్బలపాలెం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. రేషన్ కార్డు వారీగా చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తోందన్నారు. టీడీపీ, జనసేన పార్టీలకు ఒంటరిగా పోటీచేసే దమ్ము లేదన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ ముఖ్యమంత్రి జగన్ చేరువ చేస్తున్నారన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ పట్నాయక్, వ్యవసాయ అధికారి సురేష్, ఎఫ్‌డీవో ముసలి నాయుడు, వెలుగు ఏపీఎం రాంమూర్తి, ఉపాధిహామీ ఏపీవో శోభాదేవి, స్థానిక సర్పంచ్ మూగి ఈక్షిత, ఎంపీటీసీ సభ్యురాలు చోడిపల్లి వలసమ్మ, నాయకులు, ప్రజా ప్రతినిధులు నక్క కృష్ణమూర్తి, మాడుగుల మురళీధర్‌బాబా, మూగి శ్రీరాములు, దుంప చిన్నారెడ్డి, బోర సాయిరాం పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి పరామర్శ

జి.సిగడాం: సేతుభీమవరం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బొల్లు నారాయణరావు కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ సోమవారం పరామర్శించారు. తమవంతుగా కొంత నగదు, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రభుత్వం ఆదుకునేలా తమవంతు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట పార్టీ మండల బూత్ కన్వీనర్ అబోతుల జగన్నాథం, ఎంపీటీసీ సభ్యుడు కుదిరెళ్ల గోవిందరావు, సహకార సంఘ డైరెక్టర్ పైల త్రినాథరావు, మాజీ సర్పంచులు పొగతోక రాంబాబు, ఇప్పిలి త్రినాథరావు, కింజరాపు జగన్‌మోహన్ రెడ్డి ఉన్నారు.

కౌండిన్య, నేహాలకు యువ కళారత్న పురస్కారాలు

శ్రీకాకుళం కల్చరల్: గుంటూరులోని సాయి మంజీరా కూచిపూడి ఆర్ట్ అకాడమి ఆధ్వర్యంలో జరిగిన 11వ అంతర్జాతీయ నృత్య వేడుకల్లో శ్రీకాకుళం పట్టణానికి చెందిన డాక్టర్ రఘుపాత్రుని శ్రీకాంత్ శిష్యులు రామకౌండిన్య, అన్నా నేహా థామస్‌లకు కూచిపూడి విభాగంలో యువ కళారత్న పురస్కారాలు దక్కాయి. గుంటూరు బృందావన్ గార్డెన్సులోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఐదు రోజులు నిర్వహించిన అంతర్జాతీయ నృత్య దినోత్సవాల్లో చివరి రోజైనన ఏప్రిల్ 29న ప్రదర్శన ఇచ్చి అత్యుత్తమ ప్రతిభను కనబర్చినందుకు పురస్కారాలను అందుకున్నట్లు శ్రీకాంత్ తెలిపారు.

వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం



నృత్యంలో శిక్షణ తీసుకుంటున్న చిన్నారులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలుచోట్ల వేసవి శిక్షణ శిబిరాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. పాతశ్రీకాకుళంలోని చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెట్‌శ్రీ సీఈవో ప్రసాద్ మాట్లాడుతూ.. చిన్నారులు వేసవిలో శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని కోరారు. నిర్వాహకులు నటుకుల మోహన్ మాట్లాడుతూ.. నెలరోజుల పాటు ఉచితంగా డ్రాయింగ్, క్రాఫ్టు, కూచిపూడి నృత్యాలపై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిటైర్డ్ ఎమ్మార్వో డి.పి.దేవ్‌ను సభ్యులు సత్కరించారు. మెప్మా అధికారి కిశోర్, టూరిజం అధికారి నారాయణరావు, దేవభూషణరావు, లాఫింగ్ క్లబ్ నిర్వాహకులు ఎల్.నందికేశ్వరరావు, బిఎంఎస్ పట్నాయక్, కీర్తి, రాధిక, నృత్య దర్శకురాలు టి.నీరజ, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే శాంతినగర్ కాలనీలోని సత్యసాయి నృత్య కళానికేతన్‌లో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభమైంది. నృత్య దర్శకులు ఎస్.పి.కవిత చిన్నారులకు శాస్త్రీయ, జానపద నృత్యాలపై శిక్షణ ఇస్తున్నారు.